# కమ్యూనిటీ భాగస్వామ్యంలో పెప్సీ కో ఇండియా



హైదరాబాద్, మేజర్ న్యూస్ : పెప్సీకో ఇండియా నేడు విజయవంతంగా తమ క మ్యూనిటీ పార్ట్నర్‌షిప్ పథకాన్ని సంగారెడ్డిలో అమలుచేసినట్లు ప్రకటించింది. సాగునీటి కోసం వర్షపు నీటి ఇంకుడుగుంతలు, స్వయం సహాయక బృందాల ద్వారా విలువ ఆధారిత మద్ధతును, నీటిని సమర్ధవంతంగా వినియోగించుకోవటం, ఆదాయం సృష్టించటం అనే రెండు లక్ష్యాలతో ఈప్రాజెక్టును రూపొందించారు. గ్రౌండ్ వాటర్ రీచార్జ్ ప్రాజెక్ట్‌కు సాలీనా 400 మిలియన్ లీటర్ల నీటిని నిలువచేసే సామర్ధ్యం ఉంది. సంగారెడ్డి జిల్లాలో 7500మంది జీవితాల్లో ఈ ప్రాజెక్టు వెలుగులు పూయించింది. ఈ ప్రాజక్టును మెదక్ జిల్లా కలెక్టర్ దినకర్‌బాబు, పెప్సీకో ఇండియా మేనేజ్‌మెంట్, కమ్యూనిటీ సభ్యుల సమక్షంలో చేర్యాల గ్రామంలో ఏర్పాటు చే సిన కార్యక్రమంలో బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పెప్సికో ఇండియా ఛైర్మన్ మను ఆనంద్ మాట్లాడుతూ ప్లాంట్ బృందం, స్థానిక కమ్యూనిటీల మధ్య బంధాన్ని ఈ ప్రాజెక్టు బలోపేతం చేయటంలో సహాయపడుతుందని వెల్లడించారు. తమ ప్లాంట్‌లోని చాలా మంది కార్మికులు చుట్టుపక్కల గ్రామాలకు చెందిన వారు కావ డం వల్ల వాటర్ సస్టెయినబిలిటీ ద్వారా కమ్యూనిటీని మరింత నిబద్ధతతో వ్యవహారించేలా చేయవచ్చన్నారు.